రైతులు పంటల బీమా చేయించుకోవాలి



విశాఖపట్నం, జననేత న్యూస్: ప్రతి ఒక్క రైతు పంటల బీమా నమోదు చేయించుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు జి.మాణిక్యాంబ అన్నారు. గాజువాక, పెందుర్తి, చినగదిలి మండలాల్లో పర్యటించి పంటల బీమాపై అవగాహన కల్పించారు. రైతు పండించే పంటకు ఎకరానికి 420 రూపాయలు చెల్లించి బీమా చేయించుకోవాలన్నారు. పంటల బీమా చేయించుకునేందుకు ఆధార్ గానీ పట్టాదారు పాసుపుస్తకం గానీ, 1 బి, బ్యాంకు పుస్తకం, ఆధార్ లింక్ అయిన ఫోన్ నెంబర్‌ను తీసుకుని దగ్గరలో గల కామన్ సర్వీస్ సెంటర్‌లో హాజరు కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి లబ్ధి పొందిన ఫార్మర్ ఐడీని చేయించుకొని ఉండాలన్నారు.